సర్కార్‌లో కదలిక

నిజామాబాద్‌లో పదార్థాలను పరిశీలిస్తున్న అధికారులు

మండిపడ్డ కేటీఆర్.. 24గంటల్లోనే కదిలిన సర్కార్

గురుకులాల్లో విద్యార్థుల మృత్యు ఘోష వినిపిస్తున్నదని, ఎనిమిది నెల ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో 36 మంది విద్యార్థులు చనిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాజాగా మండిపడ్డారు. 500 మంది కిపైగా ఫుడ్‌పాయిజన్‌తో దవాఖానల పాలు కావడాన్ని ఆయన సీరియస్‌గా తీసుకున్నారు. జగిత్యాల జిల్లా పెద్దా పూర్ గురుకులంలో మృతిచెందిన అనిరుధ్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించారు.ఏ తల్లి గర్భశోకంతో బాధపడకూడదని గురుకులాల పని తీరు, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టా రు. గురుకులాలను పరిశీలించేందుకు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో కమిటీ వేస్తామని ప్రకటించారు. కమి టీ నివేదికను ప్రభుత్వానికి అందజేస్తా మని చెప్పారు. కలెక్టర్లు, ఉన్నతాధికా రులంతా గురుకులాలను దత్తత తీసు కొని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ప్రభుత్వానికి సూచించారు.

> మొదటిపేజీ తరువాయి...

పొన్నం ప్రభాకర్‌ను రంగంలోకి దింపి గురుకులాల సందర్శనకు పంపింది. మరో వైపు హాస్టళ్లలో తనిఖీలకు పది ఏసీబీ అధి కారుల బృందాలను పురమాయించింది. రాష్ట్రవ్యాప్తంగా పది హాస్టళ్లను ఏసీబీ అధి కారులు పరిశీలించగా దిగ్భ్రాంతికర అంశాలు వెలుగుచూశాయి.

అధికారులతో తనిఖీలు

కేటీఆర్ సూచనతో రాష్ట్రంలోని అన్ని గురుకులాల్లో ఏసీబీ అధికారులతోపాటు ఫుడ్‌సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్, శాని టరీ ఇన్‌స్పెక్టర్, ఫుడ్ క్యాలిటీ, క్వాంటిటీ చెక్ ఆడిటర్‌లతో ప్రభుత్వం మంగళవారం పది హాస్టళ్లలో తనిఖీలు చేపట్టింది. వాన కాలం కావడంతో పిచ్చిమొక్కలు పెరిగి దోమలు, ఈగలు, పాములు, తేళ్లు వస్తు న్నట్టు గమనించారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు ఎందుకు శుభ్రం చేయడం లేదని స్కావెంజర్లను ప్రశ్నించారు.నాణ్య మైన భోజనం అందించాలని ఆదేశించారు. పాఠశాల రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను పరిశీ లించారు. మంచిర్యాల జిల్లా వేమనపల్లి మండలంలోని ఆశ్రమ పాఠశాల హాజరు పట్టికలో 272 మంది ఉండగా 100 మంది వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఎస్సీ, బీసీ సంక్షేమ వసతి గృహాలను కలెక్టర్ సంతోష్ సందర్శించారు. మహబూ బ్‌నగర్ రూరల్ మండలంలోని కోడూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ విజయేంద్ర బోయి తనిఖీ చేసి విద్యార్థులకు పా ఠాలు బోధించారు. నారా యణపేట జిల్లా ఊ ట్కూర్ మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత, ప్రాథమిక పాఠశాలను ట్రె యినీ కలె క్టర్ గరీమ నరుల సందర్శిం చారు. సిద్దిపేట ప్రభుత్వ బాలుర హాస్టల్‌లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వ హించారు. హాస్టల్ నిర్వాహ కులు హాస్టల్‌కు రాని విద్యా ర్థుల రిజిస్టర్ పట్టికలో గైర్హా జరు అని వేయకుండా డాట్‌లు పెట్టడాన్ని గుర్తిం చారు. నిజామాబాద్‌లోని కోటగల్లి ప్రభుత్వ ఎస్సీ బాలిక హాస్టల్‌లో సిబ్బంది హాజరు రిజిస్టర్ సరిగ్గా లేదని, హాస్టల్ వస్తు వుల కొనుగోళ్లలో అక్రమాలు జరిగాయని గుర్తించారు. నాణ్యత లోపించిన, గడువు దాటిన ఆహార పదార్థాలను పరీక్షల కోసం హైదరాబాద్‌లోని నాచారం ల్యాబ్‌కు పంపించారు. జనగామ ఎస్సీ బాలికల వసతి గృహంలో రికార్డుల ప్రకారం 110 మంది విద్యార్థులుండగా సోమవారం రాత్రి 73 మంది హాజరైనట్టు చూపించినా వాస్తవానికి 60 మందే ఉన్నట్టు అధికారుల పరిశీలనలో వెల్లడైంది. తనిఖీల్లో గుర్తించిన అంశాలపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తా మని ఏసీబీ అధికారులు వెల్లడించారు. ప్రభుత్వం ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.

ఏసీబీ అధికారులు తనిఖీ చేసిన హాస్టళ్లు..

హాస్టల్ పేరు	ప్రాంతం	జిల్లా
ఎస్సీ బాయ్స్ హాస్టల్	జామ్‌బాగ్	హైదరాబాద్
బీసీ బాయ్స్ హాస్టల్	మేడిపల్లి	మేడ్చల్ మల్కాజిగిరి
బీసీ బాయ్స్ హాస్టల్	కోయిలకొండ	మహబూబ్‌నగర్
ఎస్సీ గర్ల్స్ హాస్టల్	తిప్పర్తి	నల్లగొండ
ఎస్టీ బాయ్స్ హాస్టల్	వేమనపల్లి	మంచిర్యాల
ఎస్సీ బాయ్స్ హాస్టల్	ఇప్పలపల్లి	రాజన్న సిరిసిల్ల
ఎస్సీ గర్ల్స్ హాస్టల్	జనగామ	జనగామ
ఎస్టీ బాయ్స్ హాస్టల్	కారేపల్లి	భద్రాద్రి కొత్తగూడెం
బీసీ బాయ్స్ హాస్టల్	సిద్దిపేట	సిద్దిపేట
ఎస్సీ గర్ల్స్ హాస్టల్	కోటగల్లి	నిజామాబాద్

గురుకులాలను ప్రక్షాళన చేస్తాం

- పెద్దాపూర్‌లో విద్యార్థుల మృతి కలిచివేసింది
- మృతుల కుటుంబాల్లో ఒక్కొక్కరికి ఉద్యోగం
- బడ్జెట్‌లో గురుకులాలకు రూ.5వేల కోట్లు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో తీవ్ర అస్వస్థతకు గురై కోలుకున్న విద్యార్థి నుంచి వివరాలు తెలుసుకుంటున్న భట్టి

జగిత్యాల, ఆగస్టు 13(నమస్తే తెలంగాణ) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాలను ప్రక్షాళన చేస్తామని, ప్రతి గురుకులంలో సకల సదుపా యాలు కల్పించి, సురక్షిత విద్యాకేంద్రాలుగా మారుస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పక్షం రోజుల వ్యవధిలోనే ఇద్దరు విద్యార్థులు మృతిచెందడం, మరో నలుగురు తీవ్ర అస్వస్థ తకు గురైన విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచ లనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలో ఉప ముఖ్యమంత్రి, రవాణా శాఖ మం త్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మంగళవారం పెద్దాపూర్ గురుకులాన్ని సందర్శించారు. బాధిత విద్యార్థుల తల్లిదండ్రులను ఓదార్చి వారితో స మావేశమయ్యారు. మృతిచెందిన పిల్లల తల్లిదం డ్రులు, తీవ్ర అస్వస్థతకు గురై కోలుకున్న పిల్లల తో మాట్లాడారు. అనంతరం భట్టి మాట్లాడుతూ పెద్దపూర్ గురుకుల పాఠశాలలో ఇద్దరు విద్యా ర్థుల మృతి యావత్ ప్రభుత్వాన్ని కలచివేసిం దని, మంత్రి మండలి సభ్యులందర్నీ దిగ్భ్రాంతికి గురి చేసిందని చెప్పారు.

ఘటనలు జరగకుండా చూస్తాం

ఇకముందు ఇలాంటి దుర్ఘటనలు ఎక్కడా చోటుచేసుకోకుండా చూస్తామని ప్రభుత్వం తర పున హామీ ఇస్తున్నామని తెలిపారు. గురుకులా లకు పక్కా భవనాల కోసం బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించినట్టు తెలిపారు. మానవ వనరుల అభివృద్ధి కోసం విద్యకు పెద్దఎత్తున నిధులు కేటాయించామని చెప్పారు. పెద్దాపూర్ పాఠశాల భవనానికి రూ.50 లక్షలు కేటాయిస్తు న్నట్టు చెప్పారు. పాఠశాల చుట్టూ ప్రహరీ నిర్మించి ప్రాంగణాన్ని అభివృద్ధి చేయాలని కలె క్టర్‌ను ఆదేశించినట్టు తెలిపారు. గురుకులాల్లో విద్యార్థులకు హెల్త్‌కార్డు పద్ధతిని అమలు చేయా లని నిర్ణయించామని చెప్పారు. ప్రతి గురుకు లంలో అత్యవసర ఔషధాలు, పారామెడికల్ స్టాఫ్, కుక్క, పాము కాటు మందులను అందు బాటులో ఉంచాలని గురుకులాల సెక్రటరీ రమ ణకుమార్‌ను ఆదేశించారు. ప్రతి హాస్టల్‌లో రుచిగల ఆహారం అందిస్తూ శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని, హాస్టళ్లలో మంచం, బెడ్ షీట్ల కోసం ప్రతిపాదనలు పంపాలని సూచిం చారు. టాయిలెట్స్, నీరు, విద్యు త్తు, భద్రతకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

బాధిత కుటుంబాలకు ఉద్యోగం

మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు గురుకులాల్లో ఉద్యోగం కల్పిస్తామని డిప్యూటీ సీఎం హామీ ఇచ్చారు. ఎక్స్‌గ్రేషియా సైతం ఇస్తా మని చెప్పారు. కుటుంబాలకు ఇండ్లు లేకపోతే వారికి రూ.5 లక్షల ప్రభుత్వ సాయం అందిం చాలని కలెక్టర్‌కు సూచించినట్టు తెలిపారు. గురుకులాలతోపాటు, హాస్టళ్లలో విద్యార్థులకు ఇచ్చే డైట్‌చార్జీల పెంపుపై త్వరలోనే కమిటీ వేస్తామని, నిత్యావసర వస్తువుల ధరల పెరుగు దలకు అనుగుణంగా డైట్ చార్జీల పెంపు ఉంటుందని వివరించారు. సమావేశం అనం తరం గురుకులం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్‌లు, ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మె ల్యేలు డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, డాక్టర్ సంజయ్‌కుమార్, సీనియర్ ఐఏఎస్ అధికారి కృష్ణ భాస్కర్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

కుటుంబాల ఆవేదన.. ఆగ్రహం..

పెద్దాపూర్ గురుకులంలో డిప్యూటీ సీఎం భట్టితో సమావేశమైన బాధిత పిల్లల కుటుంబ సభ్యులు, ఇతర పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆవే దన, ఆగ్రహం వ్యక్తంచేశారు. డిప్యూటీ సీఎం వస్తున్న విషయాన్ని సోమవారం రాత్రి ప్రకటిం చారు. మృతిచెందిన చిన్నారుల కుటుంబ సభ్య లతోపాటు, పిల్లల తల్లిదండ్రులతో మంత్రులు మాట్లాడుతారని ముందే ఆదేశాలిచ్చినా, జిల్లా అధికారయంత్రాంగం, గురుకుల పాఠశాలల యాజమాన్యం ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా విఫలమయ్యాయి. కొద్ది మంది పిల్లల కుటుం బసభ్యులకే సమాచారమిచ్చి చేతులు దులుపు కొనేందుకు యత్నించారు. అయినా, విషయం తెలుసుకున్న చాలా మంది తల్లిదండ్రులు గురు కులానికి చేరుకున్నారు. కానీ, వారిని డిప్యూటీ సీఎం, మంత్రులతో కలువనీయకుండా పోలీ సులు అడ్డుకోవడంతో తీవ్ర నిరసన వ్యక్తమైం ది. ఒకానొక దశలో కొందరు పిల్లల తల్లిదండ్రు లను, కోరుట్ల సీఐ కాలర్ పట్టుకొని, గదుల నుంచి బయటకు లాక్కెళ్లడంపై సర్వత్రా విమ ర్శలు వెల్లువెత్తాయి. చివరికి భట్టి, ఎమ్మెల్సీ జీవ న్‌రెడ్డి సర్దిచెప్పి నిర్వహించిన సమావేశంలోనూ తల్లిదండ్రులు ఆవేదనతోనే మాట్లాడారు.

హంగామాకు వచ్చారా?

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన తీరు పై పెద్దాపూర్ గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదం డ్రులు అసంతృప్తి వ్యక్తంచేశారు. చనిపోయిన పిల్లల తల్లిదండ్రులను పరామర్శించేందుకు డిప్యూటీ సీఎం వస్తున్నప్పటికీ ప్రొటోకాల్ అంటూ పోలీసులు ఏర్పాటు చేసిన 'గాడ్ ఆఫ్ హానర్' అందరినీ విస్మయానికి గురిచేసింది. వేలాది మంది కార్యకర్తలు తరలివచ్చి ప్రజాప్ర తినిధులకు బొకేలు, శాలువాలు ఇస్తూ హంగామా చేయడంతో బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారు. తమను పలుకరించి, ధైర్యం కల్పించేందుకు వచ్చారా? బొకేలు తీసుకొని, శాలువాలు కప్పు కొంటూ హంగామా చేసేందుకు వచ్చారా? అంటూ వారు బాహాటంగానే విమర్శించారు.

సర్కారు మొద్దునిద్ర వీడినందుకు సంతోషం

గురుకులాల్లో మెరుగైన వసతులు కల్పించాలి • బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలం గాణ): సర్కారు మొద్దునిద్ర వీడి, గురుకు లాల సమస్యలపై మొత్తానికి స్పందించటం సంతోషంగా ఉన్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. 8 నెలల్లో కలుషిత ఆహారం కారణంగా దాదాపు 500 మందికిపైగా విద్యార్థులు దవాఖానల పాల వడం, సోమవారం కూడా సంగారెడ్డి జిల్లా లోని బీబీపేట ప్రభుత్వ పాఠశాలలో కలుషిత ఆహారంతో 24 మంది విద్యార్థులు అస్వస్థ తకు గురైన విషయాన్ని ఆయన ఉదహరిం చారు. విద్యార్థుల భోజన సమస్యలను పరి ష్కరించాలని కేటీఆర్ డిమాండ్ చేసిన వి షయం తెలిసిందే. తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ పాఠశాలను సందర్శించడాన్ని కేటీఆర్ స్వాగతించారు. విద్యార్థుల భోజనం సహా ఇతర అన్ని సమ స్యలను పరిష్కరించేలా మంత్రులు కృషిచే యాలని కోరారు.

ఐటీఐల పరిస్థితి అధ్వానం

- సిబ్బంది, టాయిలెట్స్‌లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరు
- మాజీ మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఐటీఐ కాలేజీలు సహా గురుకులాలు సమస్యల వలయం లో కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేకపోవడం దుర్మా ర్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజ మెత్తారు. విద్యాలయాల్లో వసతులు క ల్పించాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి, సంగారెడ్డి, ఆదిలాబాద్ సహా రాష్ట్రంలో ని ఐటీఐల పరిస్థితి అధ్వానంగా ఉన్నదని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని, సరిపడా టాయిలెట్స్ లేవని, అవ సరమైన సిబ్బంది లేరని, విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ఆయన ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తంచేశారు. కంప్యూ టర్లు ఇతర ఉపకరణాలు పనిచేయడం లేదని, దీంతో విద్యార్థులు ప్రాక్టికల్స్ చేయలేకపోతున్నారని తెలిపారు. గురు కులాల పరిస్థితి నానాటికీ దిగజారుతు న్నదని, కలుషిత ఆహారంతో విద్యార్థుల అస్వస్థత, పాముకాటులతో విద్యార్థి మృతి, డెంగ్యూతో విద్యార్థి దుర్మరణం వంటి వార్తలు రాష్ట్రంలో నిత్యకృత్యమ య్యాయని ఆందోళన చెందారు. అత్యధి క ప్రాంగణాలు దోమలు, ఈగలతో ము రికి కూపాలుగా మారాయని, స్నానాల గదులకు డోర్లు కూడా లేని దుస్థితి నెల కొన్నదని పేర్కొన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టడంలేదని, పెడుతున్నది కూడా నాణ్యంగా లేదని, విధిలేక కారం మెతుకులతో కడుపునిం పుకొంటున్నారని ఉదహరించారు. సమస్యలు ఇలా ఉంటే విద్యార్థులు చదు వుపై ఎలా దృష్టి పెడతారని, గురుకులా లకు తమ పిల్లాలను తల్లిదండ్రులు ఎలా పంపుతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హ యాంలో ఎంతో ప్రఖ్యాతి గాంచిన గురుకులాలు, కాంగ్రెస్ ప్రభు త్వంలో దిగజారుతుండటం శోచనీయ మని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటి కైనా స్పందించి ఐటీఐలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

కోలుకుంటున్న గురుకుల విద్యార్థిని కార్తీక

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలం గాణ): గురుకుల పాఠశాల భవనంపై నుంచి కిందపడి గాయాలపాలైన విద్యా ర్థిని కోలుకుంటున్నదని ప్రభుత్వం తెలి పింది. ములుగులోని తెలంగాణ సాం ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని కార్తీక 9న స్కూల్ మూడో అంతస్థు నుంచి పడిపోయింది. దీంతో విద్యార్థిని నడుము భాగంలో గాయాలయ్యాయి. కార్తీకను వరంగల్ ఎంజీఎంకు, అక్కడి నుంచి నిమ్స్‌కు తర లించారు. విద్యార్థినికి ప్రభుత్వ ఖర్చుతో వైద్యం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నిమ్స్ న్యూరో సర్జన్ అసి స్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుమల్ బృందం మంగళవారం కార్తీకకు ఆపరే షన్ నిర్వహించగా, ఐసీయూలో కోలు కుంటున్నది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా కార్తీక ఆరోగ్య పరి స్థితిపై నిమ్స్ డాక్టర్లను అడిగి తెలుసుకుం టున్నారని అధికారులు తెలిపారు.

మీ ఫ్యాన్లు మాకొద్దు

బీఆర్ఎస్ విరాళాన్ని నిరాకరించిన ప్రిన్సిపాల్

గంగాధర, ఆగస్టు 13: కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ చౌర స్తాలో గల మహాత్మా జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలకు బీఆర్ఎస్ నాయకులు విరాళంగా ఇచ్చిన 8 ఫ్యాన్లను ప్రిన్సిపాల్ నిరాకరించారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రెండు రోజుల క్రితం గురు కుల పాఠశాలను సందర్శించగా.. ఫ్యాన్లు లేక ఇబ్బందులు పడుతున్నట్టు విద్యార్థులు తెలి పారు. దీంతో మంగళవారం 8 ఫ్యాన్లను స్థానిక బీఆర్ఎస్ నాయకులతో పంపించారు. వారు తెచ్చిన ఫ్యాన్లును పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల తీసుకోవడానికి నిరాకరించారు.

రేపు సీతారామ పంపులు ప్రారంభిస్తాం

- మంత్రులు ఉత్తమ్, పొంగులేటి

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలం గాణ): సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు లోని మూడు పంపులను 15న ప్రారంభిస్తా మని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లోని జలసౌధలో మంగళవా రం మీడియా సమావేశంలో మంత్రి మాట్లా డుతూ.. 2026 ఆగస్టు 15 నాటికి ప్రాజె క్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసు కొస్తామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టుపై రూ.500 కోట్లు మాత్రమే ప్రభుత్వం ఖర్చు చేసిందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర

సర్కారు కండ్లు తెరవకపోతే గురుకుల పరిరక్షణ ఉద్యమం: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, ఆగస్టు 13 (న మస్తే తెలంగాణ): ప్రపంచ స్థాయికి ఎదిగిన తెలంగాణ సంక్షేమ గురు కుల పాఠశాలలను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతున్నదని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ గురు కుల విద్యాలయాల సంస్థ మాజీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తంచేశారు. గౌలిదొడ్డిలోని గురుకుల పాఠ శాలకు మూడున్నర నెలలుగా జీతాలు రావ డం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గురుకులా ల్లో జరుగుతున్న పరిణామాలకు సీఎం రేవం త్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో ప్రపంచ స్థాయికి ఎదిగిన గురు కులాలు ఇప్పుడు మృత్యుకు హరాలుగా మారాయని ఆవే దన వ్యక్తంచేశారు. సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్, క్రీడా అకాడ మీల్లో పనిచేస్తున్న ఫ్యాకల్టీకి మూడు నెలలు జీతాలు ఇవ్వకపోవడం అనేది పక్కాగా అభివృద్ధి చేసిన గురుకులాల మీద, దళిత వర్గాల మీద జరుగుతున్న అతి పెద్ద కుట్రగా పేర్కొన్నారు. గురుకుల ప్యాకల్టీ జీతాలు వెంటనే చెల్లించకపోతే ప్రజలు మరో తెలంగాణ గురుకుల పరిరక్షణ ఉద్యమానికి సిద్ధమవుతారని హెచ్చరించారు.

నిమ్స్‌లో విద్యార్థి ఆరోగ్యంపై మంత్రి ఆరా

మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు ఆదేశం

విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వైద్యురాలిని అడిగి తెలుసుకుంటున్న మంత్రి సీతక్క

ములుగు, ఆగస్టు 13 (నమస్తేతెలంగాణ): ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి గురుకుల పాఠశాలకు చెందిన పదోతరగతి విద్యార్థి వేల్పుల కార్తీక్ ఈ నెల 2న పాముకా టుకు గురై హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మంత్రి సీతక్క మంగళవారం నిమ్స్‌కు వెళ్లి కార్తీక్ కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం వెంటిలేటర్‌పై చికిత్స పొందు తున్న కార్తీక్ వద్దకు చేరుకొని ఆరోగ్య పరిస్థి తిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

సీతారామ కోసమే బీఆర్ఎస్‌లో చేరా:తుమ్మల

ఖమ్మం, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే సీతారామ ప్రాజెక్టుకు బీజం పడిందని, అప్పటి ప్రభుత్వం గోదావరి జలాలతో జిల్లాను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇవ్వడం వల్లే తాను బీఆర్ఎస్‌లో చేరానని, అప్పటి సీఎం కేసీఆర్ మంత్రివర్గంలో భాగ స్వామిని అయ్యానని, ఆ మేరకు బీఆర్ఎస్ ప్రభుత్వం సీతారామకు నిధులు కేటాయిం చి పనులు చేపట్టిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నా రు. బీఆర్ఎస్ ప్రభుత్వం వెచ్చించిన రూ.8 వేల కోట్లతో అందుబాటులోకి వచ్చిన లింక్ కెనాల్ ద్వారా మాత్రమే రైతులకు సాగునీరు అందించనున్నట్టు స్పష్టంచేశారు. 15న సీఎం రేవంత్‌రెడ్డి నీటిని విడుదలను ప్రారం భిస్తారని తెలిపారు. లక్షలాది ఎకరాలకు సాగునీరందించే స్థాయిలో సీతారామ పూర్తి కాలేదని, పూర్తికావాలంటే మరో రూ.10 వేల కోట్లతోపాటు ఐదేండ్ల సమయం కావా లని పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో మీడి యాతో మాట్లాడారు. 40 ఏండ్లుగా రాజకీ యాల్లో ఉంటూ అనేక ప్రభుత్వాల్లో మంత్రి గా పనిచేసిన తనకు.. చిల్లర రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. సీతారామ ప్రాజెక్టుపై మాజీ మంత్రి, బీఆర్ ఎస్ నేత హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు తనను బాధించాయని, బీఆర్ఎస్ చేసిన పనిని తాము చెప్పుకుంటున్నట్టు జరుగు తున్న ప్రచారంలో ఏమాత్రమూ నిజం లేదని తుమ్మల వ్యాఖ్యానించారు.

ఐదుగురు విద్యార్థినులకు అస్వస్థత

గొల్లపల్లి గురుకులంలో ఘటన • పెద్దాపూర్ ఘటన మరువకముందే మరోటి..

దవాఖానలో చికిత్స పొందుతున్న శ్రీజ

గొల్లపెల్లి, ఆగస్టు 13: జగిత్యాల జిల్లా గొల్లపల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ఐదుగురు విద్యార్థి నులు అస్వస్థతకు గురయ్యారు. పెద్దాపూ ర్ గురుకుల పాఠశాలలో జరిగిన ఘటన మరువకముందే మరోసారి ఇలా జరగ డంతో విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందో ళనకు గురవుతున్నారు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భవ్యశ్రీ, శ్రీజ, తొమ్మిదో తరగతి విద్యార్థినులు అమిత, శ్రావ్య, రిషిత మంగళవారం మధ్యాహ్నం హాస్టల్‌లో భోజనం చేశారు. తర్వాత పం డ్రాగస్టు సందర్భంగా పాఠశాలలో నిర్వ హించిన ఆటల పోటీల్లో పాల్గొనేందుకు మైదానానికి చేరుకున్నారు. పీఈటీ సునీత ఖోఖో ఆడిస్తుండగా, మొదట భవ్యశ్రీ అ స్వస్థతకు గురైంది. అనంతరం మరో నలు గురు అస్వస్థతకు గురయ్యారు. అప్రమత్త మైన ప్రిన్సిపాల్ సుష్మిత సదరు విద్యార్థి నులను జగిత్యాల దవాఖానకు తరలిం చారు. విద్యార్థినులు శ్వాస సంబంధిత సమస్య తో బాధపడుతున్నారని వైద్యులు తెలిపారు. భయాందోళనకు గురైన వారి తల్లిదండ్రులు దవాఖానకు చేరుకున్నారు.

సెప్టెంబర్ రెండో వారంలోగా ట్రిపుల్ ఆర్ భూసేకరణ

కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 13 (నమస్తే తెలంగాణ): ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుకు అవ సరమైన భూములను సేకరించే ప్రక్రియ ను సెప్టెంబర్ రెండో వారంలోగా పూర్తిచే యాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. భూసేకరణకు అత్యంత ప్రాధాన్యమివ్వా లని స్పష్టంచేశారు. సచివాలయంలో మంగళవారం ట్రిపుల్ ఆర్‌పై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆమె మాట్లాడు తూ.. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావి స్తున్న ట్రిపుల్ ఆర్ ప్రా జెక్టుకు సంబం ధించి పెండింగులో ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కోరా రు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇం దుకు జిల్లా స్థాయిలో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటుచేసి భూముల మా ర్కెట్ విలువ ఆధారంగా పరిహారం అం దేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కోర్టు కేసులపై కూడా చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్య లు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. రోడ్లు భవనాలశాఖ ప్రత్యేక ప్రధానకార్య దర్శి వికాస్‌రాజ్, ప్రభుత్వ సలహాదా రులు శ్రీనివాస్‌రాజు, రెవిన్యూశాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ఆర్ అండ్‌బీ శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచం దన, సంయుక్త కార్యదర్శి హరీశ్, రంగా రెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్ది పేట కలెక్టర్లు సమీక్షలో పాల్గొన్నారు.

పెట్టుబడి.. కట్టుకథ

బీఆర్ఎస్ హయాంలో జరిగిన ఒప్పందం

> మొదటిపేజీ తరువాయి...

పెడుతున్నారు. అమెరికా పర్యటనలో భాగంగా రేవంత్ బృందం ఒప్పందాలు చేసు కొన్న కొన్ని కంపెనీలు నెలల ముందే ప్రారం భమవ్వడం, వాటికి సరైన కార్యాలయాలు, సిబ్బంది కూడా లేకపోవడం విమర్శలకు దారి తీస్తున్